www.prajavinikidi.com RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,70306545

సంపుటి - 2 సంచిక -232 సోమవారం 4 నవంబర్ 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# బిసి కులగణనకు ప్రత్యేక కమిషన్

- నేటి సాయంత్రంలోగా డెడికేషన్ కమిషన్ ఏర్పాటు
- హైకోర్టు తీర్పు నేపథ్యంలో అధికారులకు సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశం
- మా ప్రభుత్వానికి భేషజాలు లేవు, కులగణనపై చిత్తశుద్ధితో ఉన్నామని ప్రకటన
- 5న రాష్ట్రానికి రాహుల్‌గాంధీ
- బోయిన్‌పల్లిలోని గాంధీ ఐడియాలజీ సెంటర్‌లో కులగణనపై మేధావులతో చర్చ
- ముఖ్య నేతలు, మేధావులతో పిసిసి చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ సమావేశం
- రాహుల్‌గాంధీ పర్యటనపై సమాలోచనలు



హైదరాబాద్ ప్రజావినికిడి, :

హైకోర్టు ఆదేశానుసారం బిసి కులగణనకు డెడికేషన్ కమిషన్ ఏ ర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. రేపటి లోగా అంటే సో మవారమే ఈ కమిషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు సూచించారు. ఆదివారం సాయంత్రం సిఎం తన నివాసంలో ఈ నె ల 5న రాహుల్‌గాంధీ పర్యటన, కులగణనపై హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్ బాబు, దామోదర రాజనరసింహ, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, ఉన్నతాధికారులతో సమావేశమై చర్చించారు. రాహుల్ గాంధీ పర్యటనకు ముందే హైకోర్టు ఆ దేశాల మేరకు కులగణనకు డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. బీసీ కులగణనకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని సిఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కులగణనపై తమ ప్రభుత్వానికి ఎలాంటి భేషజా లు లేవని సిఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. హైకో ర్టు ఆదేశాల మేరకు డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించినట్టు సీఎం పేర్కొన్నారు. స్థానిక సంస్థల బీసీ రిజర్వేషన్లకు న్యాయపరమైన చిక్కులు లేకుండా తగిన జాగ్రత్త లు తీసుకోవాలని సమాచారం.

మిగతా 2లో.

# త్వరలో కొత్త విద్యుత్ పాలసీ



మిర్యాలగూడ: ప్రజావినికిడి, :

త్వరలోనే రాష్ట్ర నూతన ఎనర్జీ పాలసీని ప్రవేశపెట్టబోతున్నామని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. నల్గొండ జిల్లా, దామరచర్ల మండలం, వీర్లపాలెం వద్ద ఉన్న యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లో ఆదివారం నీటి పౌర శా ఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రోడ్లు, సి నిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి యూనిట్ సింక్రనైజేషన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూ టీ సిఎం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యుత్ నిష్ణాతులు, మేధావు లు అన్నివర్గాల ప్రజలందరి అభిప్రాయాలు సేకరించి అసెంబ్లీలో చర్చించిన తర్వాత నూతన ఎన ర్జీ పాలసీని ప్రకటించనున్నట్లు వెల్లడించారు. గ తంలో వైటిపిఎస్ యూనిట్ 2 సింక్రనైజేషన్ కార్యక్రమం విజయవంతంగా ప్రారంభించిన విషయం తెలిసిందేనన్నారు. 2025 మే నాటికి యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ద్వారా పూర్తిస్థాయిలో 4 వేల మెగావాట్ల విద్యుత్‌ను గ్రిడ్‌కు అనుసంధానం చే స్తామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పవర్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని విద్యుత్ ఉత్పాదనను చే పడుతున్నామని అన్నారు. 202829 నాటికి రా ష్ట్రవ్యాప్తంగా 22,488 మెగావాట్ల విద్యుత్ డి మాండ్ ఉండవచ్చునని అంచనాలు రూపొందించామని, ఇది 20342035 నాటికి 31,809 మె గావాట్ల డిమాండ్‌కు పెరిగే అవకాశం ఉన్నట్లు అంచనా వేసినట్లు తెలిపారు. పరిశ్రమలు, ఇతర అవసరాలను అన్నింటినీ దృష్టిలో ఉంచుకొని ఏ రంగంలో విద్యుత్ సమస్య రాకుండా పూర్తిస్థాయి లో విద్యుత్ అందించే విధంగా ప్రణాళికలతో ముందుకు పోతున్నట్లు చెప్పారు

మిగతా 2లో.

# ఎప్పుడు ఏ ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ ను ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు: ఎంపీ అర్వింద్

**ప్రజల్లో వ్యతిరేకత ఉందనే స్థానిక ఎన్నికలు నిర్వహించడంలేదన్న అర్వింద్**

**వెంటనే తెలంగాణలో స్థానిక ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్**

**గత ఎన్నికల ప్రచారంలో హామీలపై ఖర్గే కూడా మాట్లాడారని వెల్లడి**

హైదరాబాద్ ప్రజావినికిడి, :

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ విమర్శనాస్త్రాలు సంధించారు. ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై వ్యతిరేకత ఉందన్న కారణంగానే స్థానిక ఎన్నికలు నిర్వహించడంలేదని అన్నారు. ఎప్పుడు ఏ ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ ను ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. రాష్ట్రంలో వెంటనే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని అర్వింద్ డిమాండ్ చేశారు. **మిగతాది 2లో...**



# కొనుగోలు కష్టాలు కనబడటం లేదా?

## సిద్దిపేట జిల్లా దర్గపల్లి వద్ద రైతులతో హరీశ్‌రావు

- అన్నదాతలను రోడ్డున పడేశారు
- ఇళ్లకు వెళ్లకుండా కల్లాల వద్దే రైతుల కాపలా
- పత్తి, మక్కలకు మద్దతు ధర కరువు
- సోయాబీన్ రైతులకు రెండు నెలలైనా డబ్బులు చెల్లించలేదు :మాజీ మంత్రి హరీశ్‌రావు ధ్వజం



నంగునూరు, ప్రజావినికిడి, :

కొనుగోలు కేంద్రాలకు అన్నదాతలు ధాన్యం తెచ్చి నెల రోజులైనా కొనుగోళ్లు చేపట్టలేదని భారాస సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ఇప్పటికే 30 శాతం వరకు వడ్లను దళారులు కొనుగోలు చేశారన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం ఘనపూర్ వద్ద నీటిపారుదల శాఖ పంపుహౌస్ పనులను, బద్దిపడగలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆదివారం పరిశీలించారు. బద్దిపడగ-దర్గపల్లి మార్గంలో పలువురు రైతులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. **మిగతాది 2లో...**

# కులగణనపై సదస్సుకు రాహుల్‌గాంధీ

**రేపు సాయంత్రం హైదరాబాద్‌కు రాక: మహేశ్‌కుమార్‌గౌడ్**



2లో.

# రెండో రాజధానిగా వరంగల్ అభివృద్ధి

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



వరంగల్ ప్రజావినికిడి, : : వరంగల్ మ హా నగరాన్ని రెండవ రాజధానిగా అభివృద్ధి చేసేందుకు అన్ని చర్యలు తీసుకొంటున్నామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించా రు. నగర మేయర్ గుండు సుధారాణి, ఎంఎల్‌సి బస్వరాజు సారయ్య, శాసనసభ్యులు నాయిని రా జేందర్ రెడ్డి, కె.ఆర్ నాగరాజు, వరంగల్, హన్మకొండ జిల్లా కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, పి. ప్రావీణ్యతో కలిసి వరంగల్ నగరంలోని భద్రకాళి బండ్ సుందరీకరణ పనులు, **మిగతాది 2లో...**

# అనుమతి లేకుండా సీతారామ టెండర్లా?..

- ప్రజాపాలన అంటే ఇదేనా?:
- సుద్దపూస ముచ్చట్లు చెప్పి ఇప్పుడు నిబంధనలు తుంగలో తొక్కుతరా?
- మత్స్యకారుల జీవితాల్లో సర్కార్ మట్టి
- మూసీ మురుగులో కోట్లు కుమ్మరిస్తారు..
- జలాశయాల్లో చేపపిల్లలు వదలరా?
- మాజీ మంత్రి కేటీఆర్ ఆగ్రహం

హైదరాబాద్ ప్రజావినికిడి, నవంబర్ 3: అనుమతులు లేకుండానే సీతారామ ఎత్తిపోతల పథకానికి సంబంధించిన రూ.1074 కోట్ల పనులకు ప్రభుత్వం టెండర్లు ఆహ్వానించడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. 'ఢిల్లీ నేస్తం.. అవినీతి హస్తం' అంటూ ఆదివారం ఎక్స్ వేదికగా నిప్పులు చెరిగారు. 'అంచనాలు పెంచారని హాహాకారాలు చేసినోళ్లు.. అవినీతి జరిగిందని బురదజల్లినోళ్లు.. కాళేశ్వరం మీద కక్షగట్టి రైతుల పొట్టగొట్టినోళ్లు.. పాలమూరు %-% రంగారెడ్డి ఎత్తిపోతల మీద పగబట్టి మళ్లీ వలసలకు పచ్చజెండా ఊపినోళ్లు.. తెలంగాణ ప్రాజెక్టుల మీద విషం కకి రాష్ట్రాన్ని ఆగంపట్టించినోళ్లు, ప్రజాపాలన అంటూ పొద్దుకు పదిమార్లు ప్రగల్భాలు పలికేటోళ్లు.. సీతారామ ఎత్తిపోతల పథకంలో అనుమతులు లేకుండానే రూ.1074 కోట్ల పనులకు టెండర్లు ఎట్ల పిలిచిండ్రు?' అంటూ నిలదీశారు. **మిగతాది 2లో...**



# కాలనీలలో మౌలిక సదుపాయాల ఏర్పాటు చేయాలని వినతి

## :ఎమెల్సీ శంభీపూర్ రాజు

ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):



ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు ఎమెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు,సంఘ సభ్యులు శంభిపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరగా వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు.సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. మల్లంపేట్ లోని ఆకాశ్ సొసైటీ,మాన్విత బ్రింధ, డ్రీమ్ వ్యాలీ, ఏపీఆర్ సొసైటీ, గ్రీన్ పార్క్ సొసైటీ, భవనాస్ సొసైటీలలో రోడ్లు,డ్రైనేజీ,మ్యాన్ హోల్ రిపేర్లు,స్ట్రీట్ లైట్లు అలాగే తదితర సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రాన్ని కాలనీల సభ్యులు అందజేశారు.

## డాలర్ మెడోస్ అప్రోచ్ రోడ్డు సమస్యను పరిష్కరిస్తా..

### ఎమ్మెల్యే కెపి.వివేకానంద్..

ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):



దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బౌరంపేట్ డాలర్ మెడోస్ కాలనీలో కాలనీవాసుల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆకస్మిక పర్యటన చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ,డాలర్ మెడోస్ కాలనీలోని అప్రోచ్ రోడ్డు సమస్యను హౌసింగ్ బోర్డ్ అధికారులతో చర్చించి పరిష్కరిస్తానని తెలియజేశారు. అదేవిధంగా డాలర్ మెడోస్ కాలనీలో మంజీరా,వీధి దీపాల వంటి మౌలిక వసతులు కల్పించి అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ,బెంబడి బుచ్చిరెడ్డి,మురళి యాదవ్,ప్యాక్స్ డైరెక్టర్ మహిపాల్ రెడ్డి, డాలర్ మెడోస్ కాలనీ అధ్యక్షులు నర్సారెడ్డి, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ రెడ్డి, కాలనీవాసులు దినకర్, వంశీ,కృష్ణ,నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 126 డివిజన్ శివనగర్ 'ఏ' వెల్ఫేర్ అసోసియేషన్ సమస్యలు పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ కి విజ్ఞప్తి..

ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం126 డివిజన్ లోని శివనగర్ ఏ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ని గాజులరామరం లోని చిత్తరమ్మ దేవాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యల గురించి వివరించారు. ఈ విషయం పై స్పందించిన శ్రీశైలం గౌడ్ ప్రజా సమస్యల ఏవైనా వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని కమిటీకి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. సాంబశివరావు,ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, ఉపాధ్యక్షులు సంతోష్ రెడ్డి,సీనియర్ నాయకులు రత్నేశ్వరావు,వి. రామకృష్ణ,ట్రెజరర్ నాగరాజు,జాయింట్ సెక్రెటరీ మున్నా,శేఖర్ రెడ్డి,బాలాజీ కాలనీవాసులు పాల్గొన్నారు.

## మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ను సన్మానించిన కాంగ్రెస్ మైనారిటీ నాయకులు మొహమ్మద్ ఇబ్రహీం..

ప్రజావినికిడి,(షాద్ నగర్):



తెలంగాణ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పీసీసీ ఉపాధ్యక్షులు శ్రీ ఓబేదుల్ల కొత్వాల్ ను షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ మైనారిటీ నాయకులు మొహమ్మద్ ఇబ్రహీం మరియు ఇతరులు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.షాద్ నగర్ ఫరూక్ నగర్ యూత్ అబాబిల్ ఫౌండేషన్ నిర్వహించిన ఉచిత మెడికల్ హెల్త్ క్యాంప్ లో పాల్గొన్న సందర్భంగా చైర్మన్ ఒబేదుల్ల కొత్వాల్ ను సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సర్వర్ పాషా ముబారక్ అలీ ఖాన్ రహీం హఫెజ్ అలీం సఖిబ్ ఖదీర్ జఫర్ కబీర్ తదితరులు చైర్మన్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పీఎం మోదీకి సీఎం బహిరంగ లేఖ హాస్యాస్పదం

### భాజపా శాసనసభాపక్ష నేత మహేశ్వర్‌రెడ్డి

(వరంగల్), ప్రజావినికిడి, : 'ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా, పరిపాలనలో విఫలమైన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ప్రధాని నరేంద్ర మోదీకి బహిరంగ లేఖ రాయడం హాస్యాస్పదం' అని భాజపా శాసనసభాపక్ష నాయకుడు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు.

ఆదివారం హనుమకొండ జిల్లా మడికొండలో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ సీడ్స్ గ్రోవర్ కార్పొరేషన్ ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి కుమార్తె వివాహానికి వచ్చిన సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మహేశ్వర్‌రెడ్డి మాట్లాడారు. రైతుబంధును రైతుభరోసాగా పేరు మార్చడం తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం అన్నదాతలకు పెట్టుబడి సాయం ఇచ్చింది లేదని విమర్శించారు. కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో ఇంతవరకు ఎన్ని హామీలు అమలు చేశారని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు, వ్యవసాయ కూలీలకు ఏటా రూ.12 వేల హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు.

# అసమానతలు లేని సమాజ నిర్మాణమే డివైఎఫ్ఐ లక్ష్యం..

## కుత్బుల్లాపూర్ మండలం అధ్యక్షులు ఆది నాగరాజు.

ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):

భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా షాపూర్ నగర్ కార్యాలయంలో డివైఎఫ్ఐ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు ఆది నాగరాజు మాజీ జిల్లా ఉపాధ్యక్షులు పసుల అంజయ్య మాట్లాడుతూ 1980 నవంబర్ 1న లూథియానా రాష్ట్రంలో డివైఎఫ్ఐ ఆవిర్భవించటం జరిగింది మా దేహం ముక్కలైన ఈ దేశాన్ని ముక్కలు కానివ్వం అనే నినాదంతో ఆ రోజు నుండి ఈరోజు వరకు దేశంలో ఉగ్రవాదానికి మతోన్మాదానికి వేర్పాటువాదానికి దాదాపు



నాలుగువేల మంది డివైఎఫ్ఐ కార్యకర్తలు ప్రాణత్యాగం చేయడం జరిగిందని దేశ సమైక్యత సమగ్ర సమగ్రతలను కాపాడాలని విద్యా వైద్యం ప్రభుత్వ ఆధీనంలో ఉండాలని ఉద్యోగం ఉపాధి అవకాశాలు కల్పించాలని నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని దేశంలో విపత్తులు సంభవించినప్పుడు బాధ్యత గల పౌరులుగా డివైఎఫ్ఐ కార్యకర్తలు సేవలు చేస్తున్నారని,భగత్ సింగ్,చేగువేరా స్ఫూర్తితో అవినీతిని పూర్తిగా నిర్మూలించాలని డివైఎఫ్ఐ పోరాడుతుందని ఈ పోరాటానికి యువతి యువకులు మద్దతు తెలిపి భగత్ సింగ్ కలలుగన్న అసమానతలు లేని సమాజ నిర్మాణానికి తోడ్పడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు ఆర్,శ్రీనివాస్,డి. కరుణాకర్ భాష సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవగృహకల్ప లోని పార్కును అభివృద్ధి చెయ్యండి..

## సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్..

ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):

జగద్గిరిగుట్ట రాజీవ్ గృహకల్ప లో ఉన్నటువంటి పార్కులను ఆదివారం రోజు సిపిఐ బృందం పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సభ్యులు ఏసురత్నం, నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ లు మాట్లాడుతూ,వై ఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో సిపిఐ ఆధ్వర్యంలో పేద ప్రజల కోసం భూపోరాటం చేసి గుడిసెలు వెయ్యిస్తుంటే సిపిఐ నాయకత్వాన్ని పిలిచి ప్రభుత్వమే ప్రజలకు ఇండ్లు కట్టించే బాధ్యత తీసుకుంటామని చెప్పి ఆయా ప్రాంతాలో వేలాది రాజీవ్ గృహ కల్పాలను కట్టించి ప్రజలకు ఇచ్చారని అదే సందర్భంలో ప్రజల కోసం పార్కులను కూడా ఏర్పాటు చేసారని,నేడు ఇక్కడ



రెండు పార్కులు ఉన్నాయని వాటిని అభివృద్ధి చెయ్యాల్సిందిగా గత ప్రజావానిలో కూడా సిపిఐ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చామని అన్నారు.స్థానిక మునిసిపల్ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి ఎంతవరకు పరిశీలించారోచూడాలని అన్నారు.ప్రజలు ఉదయం,సాయంత్రం వ్యాయామం చేయనుకోవడానికి, చిన్న పిల్లలు ఆడుకోవడానికి ఏర్పాటు చేసిన పార్కులు నిరుపయోగంగా నేడు వృద్దాలు వేసుకోవడానికి, వాహనాలు పార్కింగ్ చేసుకోవడానికి ఉపయోగపడుతున్నాయని,రాత్రి సమయంలో మందుబాబులకు,అసంఘిక కార్యకలాపాలకు నిలయమైనదని కావున డిప్యూటీ కమిషనర్ వెంటనే పరిశీలించి పార్కును అభివృద్ధి చెయ్యాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ సహయ కార్యదర్శి దుర్గయ్య కార్యవర్గ సభ్యులు సదానంద్, సహదేవరెడ్డి,ప్రజానాట్యమండలి బాబు,స్థానికనాయకులుసాయిరెడ్డి,డేనియల్ఇమామ్, వంశీ,మహేష్ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన

## రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్..

## వెయిట్ లిఫ్టర్ మల్లికా రాఘవేందర్.. రెజ్లర్ ప్రతాప్ సింగ్..





ప్రజావినికిడి (రాజేంద్రనగర్): నవంబర్ 03, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో కలిసి వెయిట్ లిఫ్టర్ మల్లికా రాఘవేందర్,రెజ్లర్ ప్రతాప్ సింగ్ మర్యాదపూర్వకంగా కలిశారు.సీఎం రేవంత్ రెడ్డి ని ఆదివారం రోజు వారి నివాసంలోరాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో శంషాబాద్ మున్సిపల్, గొల్లపల్లి కి చెందిన వెయిట్ లిఫ్టర్ మల్లికా రాఘవేందర్,నార్సింగ్ మున్సిపల్ వట్టినాగులపల్లి కి చెందిన రెజ్లర్ ప్రతాప్ సింగ్ సీఎం ని మర్యాదపూర్వకంగా కలిశారు.వెయిట్ లిఫ్టర్ మల్లికా రాఘవేందర్ రెజ్లర్ ప్రతాప్ సింగ్ నా నియోజకవర్గంలో ఉండడం చాలా గర్వకారణమని అన్నారు.వారు రాష్ట్ర స్థాయిలో ఎన్నో విజయాలు,పతకాలు సాధించారని ఈ సందర్భంగా సీఎం కి ప్రకాష్ గౌడ్ వివరించారు.వారికి మెరుగైన అవకాశాలు కల్పిస్తే మన రాష్ట్రానికి ఎంతో పేరు ఇంకా ఎన్నో విజయాలు సాధిస్తారని తెలిపారు.అలాగే వారికి ఉపాధి అవకాశాలు కూడా కల్పించాలని సీఎం ని కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వెయిట్ లిఫ్టర్ మల్లికా రాఘవేందర్ రెజ్లర్ ప్రతాప్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# కట్టమైసమ్మ దేవాలయానికి "శ్రీ చక్రం"బహుకరణ

**శ్రీ చక్రం బహుకరించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని హరికిషన్ కుటుంబ సభ్యులు..**

**శ్రీ చక్రానికి, క్షీరాభిషేకం, కుంకుమార్చన, హరతులు, నిర్వహించిన**

**ఆలయ ప్రధాన అర్చకులు తాళ్లపాక సత్యనారాయణ శర్మ..**

**ఓగిరాల హరికిషన్ కల్పన కుటుంబ సభ్యులను ఘనంగా సత్కరించిన కమిటీ సభ్యులు..**





ప్రజావినికిడి, (రాజేంద్రనగర్): నవంబర్03: రాజేంద్రనగర్ సర్కిల్ బుద్వేల్ టీచర్స్ కాలనిలో కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ కట్టమైసమ్మ దేవాలయానికి శ్రీ చరక్రాన్ని బహుకరించారు.స్థానిక వాసులు ఓగిరాల హరికిషన్ కల్పన కుటుంబ సభ్యులు.శ్రీ చక్రానికి 16 వేలు ఖర్చు అయ్యిందని,అమ్మవారి దేవాలయానికి,శ్రీచక్రం బహుకరించడం, పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని హరికిషన్ కుటుంబ సభ్యులు అన్నారు. ఆదివారం ఉదయం దేవాలయ ప్రాంగణంలో కమిటీ సభ్యుల మధ్యన వేద పండితుల మంత్రోచానాల నడుమ శ్రీ చక్రానికి క్షీరాభిషేకం, కుంకుమార్చన, హరతులు, నిర్వహించిన,ఆలయ ప్రధాన అర్చకులు తాళ్లపాక సత్యనారాయణ శర్మ. అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు.హరికిషన్ కల్పన కుటుంబ సభ్యులను ఘనంగా శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ పూజ కార్యక్రమంలో కమిటీ సభ్యులు,కోరని శ్యామ్,కోరని నరేందర్, టీచర్స్ సురేష్,కోరని బాలు,పోతురాజు రామకృష్ణ జర్నలిస్ట్,పి.నర్సింహా ఫైటర్ శివ,కృష్ణంరాజు, సుమిత్ర,తదితరులు పాల్గొన్ని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.

## బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారం పరిధిలో బిజెపి సభ్యత్వం కార్యక్రమం మీటింగ్ లో బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి డివిజన్ అధ్యక్షులు సాయినేత తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## గడ్డిపల్లికి స్కూల్ మంజూరు కావడం చాలా సంతోషంగా ఉంది

### : మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



ప్రజావినికిడి,(గడ్డిపల్లి):4వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ఇంటిగ్రేటెడ్ స్కూల్‌లో 2000మంది విద్యార్థులు చదుకోవచ్చని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.అన్ని కులాలవారు ఈ స్కూల్‌లో చదుకోవచ్చని చెప్పారు.గడ్డిపల్లికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు కావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.ఈ స్కూల్ శంకుస్థాపనకు రావడం తనకు చాలా సంతోషంగా ఉందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.

## సంక్రాంతి తర్వాత సన్న బియ్యం

### : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



ప్రజావినికిడి,(సూర్యాపేట): సన్నబియ్యంపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే ఈసారి ధాన్యం ఎక్కువగా పండిందని తెలిపారు.150 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతులు పండించారని అన్నారు.సంక్రాంతి తర్వాత రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తామని ప్రకటించారు(ఆదివారం) సూర్యాపేటలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ, భారతదేశంలోనే ఎంతో ప్రతిష్టాత్మకంగా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను తమ ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు.ఈ స్కూల్‌లో 4వ తరగతి నుంచి 12వ తరగతి వరకు క్లాసులు జరుగుతాయని ప్రకటించారు.గరిడేపల్లి మండలం గడ్డిపల్లి రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.ఇక్కడి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సభ్యులు కారు..వీరంతా తమ కుటుంబ సభ్యులు అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## ఎన్టీఆర్ నగర్ లో తప్పుడు డాక్యుమెంట్స్ సృష్టించి

# అక్రమంగా స్థలంలో చోరపడిన వారిపై

# డీజీపీ కి ఫిర్యాదు చేస్తాం : బాధితులు..




101 ఎన్టీఆర్ నగర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో సయ్యద్ అబ్దుల్ ఖాదర్ కు కేటాయించిన స్థలంను చూపిస్తున్న పొగాకు రామాకాంర్రావు, ఇస్మాయిల్ బోరబోయిన యాదగిరి,బాధితులు సయ్యద్ అజీపాషా, మహ్మద్ అజిముద్దిన్, రామకృష్ణరావు, తదితరులు...

ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
ఆర్కేపురం డివిజన్ ఎన్టీఆర్ నగర్ లో సర్వేనెంబర్ 9/1లో ఉన్న స్థలంలో పీ.వీ హనుమంర్రావు ప్యామిలీ నుండి సయ్యద్ అబ్దుల్ ఖాదర్ 1981లో 2 ఏకరాల స్థలం కొనుగోలు చేసి అప్పటి నుండి కబ్జలో ఉన్నరని ఇప్పుడు కొత్తమంది తప్పుడు డ్యాక్యుమెంట్లు సృష్టించి అక్కడ ఉన్న స్థలం కబ్జా చేయాలని చూస్తున్నారని ఈ విషయంలో త్వరలోనే డీజీపీ కి ఫిర్యాదు చేస్తామని బాధితుల తరపున రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులు పొగాకు రామాకాంర్రావు,జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదల్ ఉపాధ్యక్షులు ఇస్మాయిల్ అన్నారు. ఆదివారం ఎన్టీఆర్ నగర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ, ఎన్టీఆర్ నగర్ లో ఉన్న స్థలంలో అమృత నగర్ కాలనీ ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు తప్పుడు సర్వే నెంబర్ డాక్యుమెంట్స్ సృష్టించి అక్రమంగా చొరబడి స్థలం కబ్జా చేస్తున్నారని వారు ఆరోపించారు. ఈ విషయంపై ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన పోలీసోల్లు పట్టించుకోవడం లేదని పోలీస్ లు కబ్జాదారులకే సఫోర్ట్ చేస్తున్నారనిఆరోపించారు. ఈ ఇప్పటికైన పోలీసులు మా స్థలంలో అక్రమంగా ప్రవేశించిన వారిపై పోలీస్ లు క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ స్థలం కబ్జ విషయంపై సీఎం రేవంత్ రెడ్డి,రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఎల్బీనగర్ పోలీసు లు కావాలేనే కబ్జాదారులకు సపోర్ట్ చేస్తున్నారని ఈ స్థలం వద్ద కు రావద్దని హెచ్చరించారు. ఇప్పటికైె పోలీస్ లు కేసు దర్యాప్తు చేపట్టి తమ భూమిలో అక్రమంగా బొరబడిన అమృతనగర్ ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేన్ వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోనాయకులు బోరబోయిన యాదగిరి,బాధితులు సయ్యద్ అజీపాషా, మహ్మద్ అజిముద్దిన్, రామకృష్ణరావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలంలో యదేచ్ఛగా

# అక్రమ నిర్మాణాలు..

### రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం..

- సర్వేనెంబర్ -120 లో అక్రమ నిర్మాణాలు జోరు..
- జీవో 59 పేరుతో ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్న కబ్జాదారులు..
- కూల్చివేతలకు సాహసించని రెవెన్యూ అధికారులు..
- రెవెన్యూ కార్యాలయానికి కూతవేటు దూరంలో
- జరుగుతున్న అక్రమ నిర్మాణాలు..
- చర్యలు శూన్యం..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
దుండిగల్ గండి మైసమ్మ మండల పరిధిలో పట్టపగలే ప్రభుత్వ భూములు మాయం చేస్తూ అక్రమ నిర్మాణాలు చేపడుతూ లక్షల రూపాయలు దండుకుంటున్న కబ్జాదారులు. సర్వేనెంబర్-120 లో ప్రభుత్వ భూములు ఇష్టారీతిన కబ్జా చేస్తూ రెవెన్యూ అధికారులకు సవాలు విసురుతున్నారు. రెవెన్యూ కార్యాలయానికి కూత వేటు దూరంలో క్రికెట్ గ్రౌండ్ పక్కనే పట్టపగలు కబ్జాలకు పాల్పడి అక్రమ నిర్మాణాలు బీస్మెంట్ నిర్మాణం చేపడుతున్న స్థానిక రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఫోన్ ద్వారా ఫిర్యాదులు అందిన ఏమీ తెలియనట్టు వ్యవహరిస్తూ కబ్జాదారులకు వంత పాడుతున్నారని విమర్శలు బాహాటంగానే వినిపిస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ అక్రమ నిర్మాణదారులు ఒకచోట 59 జీవో అనుమతులు పొంది మరోచోట ఎదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్న రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడంపై పలు విమర్శలకు తావిస్తోంది. కిందిస్థాయి సిబ్బంది చేతివాటం అధికారుల పరోక్ష సహకారంతోనే ప్రభుత్వ భూములలో జోరుగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. కూల్చిన చోటు మరల నిర్మాణాలు



చేపడుతున్న పలుమార్లు ఫిర్యాదులు అందిన చర్యలు మాత్రం శూన్యం. పదుల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్న రెవెన్యూ అధికారులు మాత్రం తమకేది పట్టదు అన్నట్టుగా ఉంది వారి వ్యవహార శైలి వీఆర్ఏలు మాత్రం అందిన కాడికి దండుకుంటూ కబ్జాదారులకు వెన్నంటి ఉండి సపోర్ట్ చేస్తున్నారనేది అందరికీ తెలిసిన నిజం అంటున్నారు స్థానిక ప్రజలు. ఇకనైనా అధికారులు స్పందించి ఇక్కడి ప్రభుత్వ భూములలో వెలుస్తున్న అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేసి కబ్జాదారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.




## మూసి పరివాహక ప్రాంత హైడ్రా బాధితులకు ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి భరోసా..

ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
ఎల్బీనగర్ నియోజకవర్గం చైతన్య పూరి డివిజన్ పరిధిలోని ద్వారాకపురం కాలనీ నందు మూసి పరివాహక ప్రాంత హైడ్రా బాధితులతో సమావేశమైన ఎల్బీనగర్ శాసనసభ్యుడు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, మూసి ప్రక్షాళనకు మేము వ్యతిరేకం కాదని,బుల్డోజర్లతో పేద ప్రజలకు అన్యాయం చేస్తామంటే బుల్డోజర్లకు అడ్డుగా మేము నిలబడుతాం. రేవంత్ సర్కార్ తమ ఇండ్లను ఎప్పుడు కూలుస్తదో అని కంటి మీద కునుకులేకుండా,తిండి మానేసి బిక్కుబిక్కుమంటూ గడుపుతున్న పేదల వద్దకు వెళ్లి అధైర్యపడొద్దు మేము మీకు అండగా ఉన్నామంటూ ధైర్యం నింపుతున్న సుధీర్ రెడ్డి అధికారులు ఎలాంటి మార్కింగులు వేసిన,మీకు ఎలాంటి నష్టం జరగనివ్వనని సుధీర్ రెడ్డి కాలనీవాసులకు హామీ ఇచ్చారు. మీ ఇంటికి నేను భరోసా



ఇస్తున్నానని వారికి తెలియజేశారు. ప్రభుత్వం ఒక ప్రణాళికబద్ధంగా చేయాల్సింది పోయి తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తుందని ఇది సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు. ఏది ఏమైనా అన్ని పార్టీలను కలుపుకొని ముందుకు పోతామని ప్రజలకు ఎలాంటి నష్టం కలిగినివ్వమని సుధీర్ రెడ్డి



గారు కాలనీవాసులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు తోట మహేష్ యాదవ్,సొంటి చంద్రశేఖర్ రెడ్డి,త్రివేది,లక్ష్మి నారాయణ,మెహన్ రాజ్,అజయ్,రమణారెడ్డి,అనంత్ పలువురు నాయకులు,కాలనీవాసులు పాల్గొన్నారు.

## మనసు ప్రశాంతత కోసం ధ్యానం గొప్ప మార్గం..

### బ్రహ్మకుమారీస్ మెడిటేషన్ సెంటర్ మొదటి వార్షికోత్సవంలో పాల్గొన్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్..




ప్రజావినికిడి, (శంషాబాద్):నవంబర్ 03,శంషాబాద్ హుడా రింగ్ టౌన్ కాలనీలో నిర్మించిన ప్రజాపితా బ్రహ్మకుమారీస్ భవనం రాజయోగం మెడిటేషన్ సెంటర్ మొదటి వార్షికోత్సవలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొద్దీ సేపు ధ్యానం లో కూర్చున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ,ప్రతీ మనిషి తమ మానసిక ఆరోగ్యం, మనసు ప్రశాంతతా కొరకు ధ్యానం చేయడం గొప్ప వరం అన్నారు, మనసు అదుపులో ఉంచుకోవడానికి, కోరికలను నియాత్రనకు ఇది ఉపయోగ పడుతుందని,తాను కూడా రోజు ఉదయం ధ్యానం చేస్తానని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ సుష్మ మహేందర్ రెడ్డి కౌన్సిలర్లు,ఎక్స్ ఏఎంసి చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, బ్రహ్మకుమారిస్ ఇతరులు పాల్గొన్నారు.

## ఉప్పరపల్లిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని వినతి..

### సబ్ డివిజన్ వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించిన ఏ డి ఈ సత్యనారాయణ..



ప్రజావినికిడి, (రాజేంద్రనగర్): నవంబర్ 3 :ప్రజల నుంచి స్వీకరించిన విద్యుత్ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని రాజేంద్రనగర్ విద్యుత్ సబ్ డివిజన్ ఏడిఈ సత్యనారాయణ తెలిపారు. ఆదివారం విద్యుత్ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా సబ్ డివిజన్ వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఉప్పరపల్లిలో విద్యుత్తు సరఫరాలో అంతరాయం వస్తుందని, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ బుద్వేల్లో సామర్థ్యం పెంచాలని, ఎం.ఎం.పహాడీ ప్రాంతంలో శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్లు దుర్గాప్రసాద్,మల్లేష్ రాజ్,అమర్ సింగ్,సబ్ ఇంజనీర్ రమేష్ లు పాల్గొన్నారు.

## టీటీడీ పాలక వర్గంలో బోర్డు సభ్యులుగా నియమితులైన సినీ డైరెక్టర్ ఆనంద్ సాయి..

### సినీ డైరెక్టర్ ఆనంద్ సాయి ని సన్మానించిన రామకృష్ణ రెడ్డి..



**ప్రజావినికిడి, (రాజేంద్రనగర్): నవంబర్ 3**,తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులుగా నియమితులైన సినీ ఆర్ట్ డైరెక్టర్ ఆనంద్ సాయి ని సన్మానించిన కౌన్సిలర్ రామకృష్ణ రెడ్డి,ఆంజనేయులు, ఘంగాధర్, కుమార్, వెంకటయ్య సన్మానించారు. ఆనంద్ సాయి సేవలను గుర్తిస్తూ రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ,ఆనంద్ సాయి యాదగిరి గుట్ట (యాదాద్రి) పునః నిర్మాణం డిజైనింగ్ ఆనంద్ సాయి కళా రూపం ఎంతో అద్భుతమైన కట్టడంలో ప్రధానమైన పాత్ర ఆనంద్ సాయి. అయోధ్య రామమందిరం నిర్మాణ ఆర్ట్ డిజైనింగ్ లో ప్రముఖ పాత్రలో ఆనంద్ సాయి ఒక్కరు. హిందూ దార్మిక దేవాలయాల ఆర్ట్ డిజనింగ్ నిర్మాణ భాద్యతలు అద్భుతంగా తీర్చిధిద్దడంలో ఆనంద్ సాయి సిద్దాస్తులుగా గుర్తించిన కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాలు తిరుమల తిరుపతి దేవస్థానం పాలక వర్గంలో బోర్డు సభ్యులుగా నియమితులు అవ్వడం ఆ కలియుగ దేవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఆనంద్ సాయి పైన ఉండాలి అని మరిన్ని పదువులు చెప్పాట్టాలి అని రామకృష్ణ రెడ్డి, ఆనంద్ సాయి చేసిన సేవలను కొనియాడారు.

## కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డికి ఆహ్వానం..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం125 డివిజన్ గాజులారామారం పరిధిలోని ప్రకాశం పంతులు నగర్ లో శ్రీశ్రీశ్రీ సంజీవ ఆంజనేయ స్వామి ఆలయంలో ఈ నెల 9వ,తేదీన జరగబోయే ఆలయ పున:నిర్మాణ శంకుస్థాపన మహొూత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొనాలని కుత్బుల్లాపుర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి కి ఆహ్వాన పత్రిక అందజేసిన ఆలయ కమిటీ సభ్యులు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# అమెరికా ఎన్నికలు.. కీ రోల్‌లో నేటివ్ ఇండియన్స్

**న్యూఢిల్లీ :** అమెరికా అధ్యక్ష ఎన్నికలకు మరో 3 రోజులే గడువు ఉంది. నంవంబర్‌లోకి ఎంటర్ అయ్యాం. దీంతో అగ్రరాజ్యం ఓటర్లు ఎన్నికల మూడ్‌లోకి వెళ్లారు. ఎవరికి ఓటేయాలో డిసైడ్ అవుతున్నారు. తమ అధినేత ఎవరు కావాలో నిర్ణయం తీసుకుంటున్నారు. అమెరికా ఓటర్లు తమ అధినేతను నిర్ణయం తీసుకునే పనిలో నిమగ్నం అయ్యారు. నవంబర్ 5న నిర్వహించే పోలింగ్‌లో తమ తీర్పును వెల్లడించేందుకు సిద్ధమవుతున్నారు. ఇకప్రపంచ దేశాలు కూడా అగ్రరాజ్యాధినేత ఎవవుతారు.. తమకు ఎవరు అయితే లాభం.. ఎవరు అయితే నష్టం అని లెక్కలు వేసుకుంటు న్నాయి. యావత్ ప్రపంచ మంతా ఇప్పుడు అమెరికా వైపే చూస్తోంది. ఇందుకు కారణం లేకపోలేదు. ప్రపంచంలో ఉన్న మెజారిటీ దేశాలు అమెరికాపై ఆధారపడినవే. అందుకే అమెరికాకు జలుబు చేస్తే.. ప్రపంచానికి జ్వరం వస్తుందని చాలా మంది చెబుతుంటారు. ఈ ప్రభావం నుంచి బయటపడాలని ప్రయత్నాలు చేస్తున్నా.. బయటపడలేకపో తున్నాయి. అందుకే అధ్యక్ష ఎన్నిల ఫలితాల కోసం ఉత్కంఠగా ఎ దురు చూస్తున్నాయి. ఇక భారతీయులు ఈసారి అమెరికా ఎన్నికల్లో ఎక్కువగా ఇన్‌వాల్వ్ అవుతున్నారు. ఎందుకంటే.. భారతీయుల భవితవ్యం నూతన అధినేతపైనే ఆధారపడి ఉంటుంది. ఎన్నికల్లో భారతీయుల ఓట్లు కీలకం కానున్నాయి. అందుకే తమ భవితవ్యాన్ని నిర్ణయించుకునేందుకు కసరత్తు చేస్తున్నారు. భారత వ్యతిరేకి ఎగిలిస్తే భారతీయుల అమెరికా కల చెదురుతుంది. అనుకూలమైన నేత గెలిస్తే అవకాశాలు పెరుగతాయి. ఎన్నికల రేసులో ఉన్న రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తునర్న వ్యూహాలు పూర్తిగా భారతీయ రాజకీయాలను తలపిస్తున్నాయి.రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి ఈసారి ఎన్నికల్లో ఎక్కువగా భారత ప్రధాని నరేంద్ర మోదీని ఫాలో అవుతున్నారు. ఇటీవల ట్రంప్ పూర్తి గార్బేజ్ కలెక్షన్స్ చేసేవారి యూనిఫాంలో ప్రచారం చేశారు. కమలా హారిస్‌కు ఓటు వేస్తే చెత్త తప్ప ఏమీ ఉండదని ఇలా ప్రచారం చేశారు. దీనిని చూస్తే.. చాలా మందికి మోదీ గుర్తుకువచ్చారు. భారత్‌లో మోదీ కాంగ్రెస్‌ను ఇలాగే కార్నర్ చేశారు. మొదట చాయ్ పే చర్చ కార్యక్రమం నిర్వహించారు. చాయ్ అమ్ముకునేవారితో మాట్లాడారు. తర్వాత పారిశుధ్య కార్మికుల పాదాలు కడిగారు. సత్కారాలుచేశారు. ఇలా అనేక స్ట్రాటీజీలు




మోదీకి కలిసి వచ్చాయి. ఇప్పుడు ట్రంప్ కూడా ఇదే ఫాలో అవుతున్నారు.ఇక అమెరికా ఎన్నికల్లోనూ ట్రంప్ ఓటుకు నోటును పరిచయం చేస్తున్నారు. ఓటుకు నోటు అనేది దశాబ్దకాలంగా భారత్‌లో బాగా పెరిగింది. ఓటర్లు నేరుగా ఓటేస్తే ఎంత ఇస్తావని అడుగుతున్నారు. తమకు డబ్బులు ఇవ్వలేదని ఆందోళనలు చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో, ముఖ్యంగా తెలంగాణలో ఈ సంస్కృతి బాగా పెరిగింది. ఎన్నిక ఏదైనా డబ్బులే నడిపిస్తున్నాయి. ఇప్పుడు అమెరికాలో కూడా ఓటుకు నోటు సంస్కృతి వస్తోంది. ట్రంప్‌కు మద్దతు ఇస్తున్న ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ ఈ ప్రక్రియను ముందుకు తీసుకెళ్తున్నారు. నేరుగా డబ్బులు ఇవ్వకుండా ఓటు వేసేలా మోటివేట్ చేసేందుకు ఓ పిటిషన్‌కు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. రోజుకు ఒకరు చొప్పున మిలియన్ డాలర్లు ఆఫర్ చేశారు. ఇస్తున్నారు కూడా. ఇది రాజ్యాంగ విరుద్ధమని అమెరిక ప్రభుత్వం విచారణ చేపట్టింది. మస్క్ ఓటుకు నోటు మాత్రమే కాదు.. ట్విట్టర్‌ను ఉపయోగించి ప్రజలను ప్రభావితం చేస్తున్నారు. ఇండియా తరహాలో ఓటరు జాబితాలో తేడాలు.. బ్యాలెట్ బాక్సులు అంటూ ఆరోపణలు చేస్తున్నారు.అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో భారతీయ మూలాలున్న ఓటర్లు తక్కువేం కాదు. మొత్తం ఓటర్లలో 6 శాతం భారతీయ అమెరికన్ ఓటర్లు ఉన్నారు. అందుకే ప్రచారంలో అభ్యర్థులు భారతీయులను విస్మరించలేని పరిస్థితి. ప్రధానంగా స్వింగ్ స్టేట్స్‌లో భారతీయుల ప్రభావం ఎక్కువ. ఇక్కడ గెలిచిన నేతలే అమెరికా అధ్యక్షులు అవుతారన్న సెంటిమెంట్ ఉంది. దీంతో భారతీయులకు అభ్యర్థులు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇక పోటీలో ఉన్న కమలా హారిస్ భారతీయ మూలాలు ఉన్న నేత. ట్రంప్ భారత్‌తో బలమైన బంధం కోరుకుంటున్న నేత. ఈ నేపథ్యం లో భారతీయులు ఎటు మొగ్గుచూపుతారన్నది కీలకంగా మారనుంది. భారతీయ మూలాలు ఉన్న నేత అధ్యక్షురాలు కావాలని చాలా మంది భారతీయులు కోరుకుంటున్నారు. ఇక కొందరు ట్రంప్‌వైపు మొగ్గు చూపుతున్నారు. గతంలో అమెరికా హౌస్ ఆఫ్ రిప్రజంటేటివ్స్‌కు ఎన్నికైన తొలి భారత సంతతి మహిళగా ప్రమీలా జయపాల్ కేరళ నుంచి వెళ్లారు. 2016లో హౌస్ ఆఫ్ రిప్రజంటేటివ్స్‌కు ఎన్నికలయ్యారు. అమెరికా సెనెటర్‌గా ఎన్నికైన తొలి భారత సంతతి అమెరికన్‌గా కమలా హారిస్ రికార్డుకు ఎక్కారు. అధ్యక్ష ఎన్నికల్లో గెలిస్తే.. ఆమె భారత సంతతి తొలి అధ్యక్షురాలు, అమెరికాకు తొలి మహిళా అధ్యక్షురాలిగా చరిత్రకెక్కుతారు. ఇక అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఎవరు గెలిస్తే భారతీయులకు ఏంటి అన్న లెక్కలు వేస్తున్నారు. ట్రంప్ మొదటిసారి అధ్యక్ష పదవికి పోటీ చేసినప్పుడు అమెరికా భావజాలం విస్తృతం చేశారు. ఆయనది బీజేపీ తరహా రాజకీయం. మెజారిటీ ప్రజలను మైనారిటీలపైకి రెచ్చగొట్టి విజయం సాధించారు. ఇప్పుడు కూడా అదే తరహా ప్రచారం చేస్తున్నారు. అమెరికా ఫస్ట్.. అదర్స్ నెక్ట్స్ అన్నట్లు ప్రచారం చేస్తున్నారు. ఇక కమలా ప్రచారం హుందాగా ఉంది. భారతీయ వాసనలు ఉండడంతో సగటు అమెరికన్ కోరుకునే హుందాతనం ఆమెలో కనిపిస్తోంది. అగ్రరాజ్య గౌరవం నిలబెట్టాలన్న తీరు ఆమెలో కనిపిస్తోంది.ఇదిలా ఉంటే.. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఓట్లు ఎక్కువ వచ్చినా ఓడిపోయే అవకాశం ఉంటుంది. జార్జిబుష్ జూనియర్ మొదటిసారి అధ్యక్షుడిగా ఎన్నికైనప్పుడు ఆయన కంటె డెమొక్రటిక్ పార్టీ అబ్యర్థికి ఎక్కువ ఓట్లు వచ్చాయి. కానీ జార్జిబుష్ జూనియర్ గెలిచాడు. ఎందుకంటే.. అమెరికా ఎన్నికల ప్రక్రియ భిన్నంగా ఉంటుంది. 50 రాష్ట్రాల్లో ఆధిక్యత సాధించడమే కీలకం. ఎక్కువ రాష్ట్రాల్లో మెజారిటీ సాధించడం కీలకం. మొదటి నుంచిర రిపబ్లికన్లు, డెమొక్రాట్ల మధ్య రా ష్ట్రాల వారీగా పోరు సాగుతోంది. కొన్ని రాష్ట్రాలు డెమొక్రా ట్లకు, కొన్ని రాష్ట్రాలు రిపబ్లికన్లకు మద్దతు ఇస్తున్నాయి. స్వింగ్ స్టేట్స్ మాత్రం ఎటూ తేల్చడం లేదు. అందుకే ప్రతీ ఎన్నికల్లో ఏడు రాష్ట్రాలు కీలకం అవుతున్నారు

# మహారాష్ట్రలో గులాబీ గుడ్ బై

**ముంబై :** రాజకీయాల్లో ఎవరైనా, ఎన్నైనా కలలు కనొచ్చు. కానీ అవన్నీ నిజమవుతాయా? అంటే కానే కాదన్నది కేసీఆర్ చేసిన ఓ విఫల ప్రయోగం చూస్తే అర్థమవుతుంది. తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా 2001 ఏప్రిల్ 27న తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భవించింది. 2014లో తెలంగాణ వచ్చింది. రెండుసార్లు టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు కూడా చేసింది. అయితే రెండోసారి గెలవగానే కేసీఆర్ చాలా ఊహించు కున్నారు. దేశ రాజకీయాలను మార్చేస్తాననుకున్నారు. ఎన్డీఏ, ఇండియా కూటములు కాదు.. ఫెడరల్ ఫ్రంట్ రావాలన్నారు. అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ అన్నారు. మహారాష్ట్ర, ఏపీలో పోటీకి సై అన్నారు. మధ్యప్రదేశ్, ఒడిశాలోనూ పార్టీ విస్తరించాలనుకున్నారు. నేతల్ని చేర్చుకున్నారు. ఒక్కటేమిటి ఎన్నెన్నో ఊహించుకున్నారు. ఎంతో అనుకున్నారు. ఇవన్నీ జరగాలంటే పార్టీ పేరు మార్చాలనుకున్నారు. 2022 అక్టోబర్ 5న తెలంగాణ రాష్ట్రసమితిగా ఉన్న పార్టీ పేరును భారత రాష్ట్ర సమితి గా మార్చేశారు.భారత రాష్ట్ర సమితిగా పేరు మార్పు కేసీఆర్ కు అస్సలు అచ్చి రాలేదు. ఎందుకంటే తెలంగాణతో పేగు బంధం తెంపేసుకున్నారని తెలంగాణ ప్రజలు మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఘోరంగా ఓడించారు. ఇక పార్లమెంట్ ఎన్నికల్లో అయితే గుండు సున్నా సీట్లు కట్టబెట్టారు. లెక్కలన్నీ మారిపోయాయి. రాజకీయ చాణక్యం అంటే కేసీఆర్ దే అన్న ప్రచారం గులాబీ దళంలో ఉండేది. కానీ పరిస్థితులు అన్నీ ఒకేలా ఉండవు కదా.. కథ మొత్తం మారిపోయి సొంత రాష్ట్రంలోనే పార్టీ అడ్రస్ గల్లంతు అయ్యే పరిస్థితి వచ్చింది.




గెలిచిన 39 మంది ఎమ్మెల్యేల్లో 10 మంది ఇప్పటికే కాంగ్రెస్ లో చేరిపోయారు. సో ఇప్పుడు కేసీఆర్ టాపిక్ ఎందుకంటే ? తాను ఎంతగానో ఊహించుకున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల ఘట్టం కూడా ముగిసింది. అక్కడ షెడ్యూల్ వెలువడ్డా అసలు ఉలుకూ పలుకూ లేకుండా పోయింది. ఎందుకంటే మహారాష్ట్రపై గతంలో చాలా ఆశలు పెట్టుకు న్నారు. కానీ అసలైన టైంలో చేతులెత్తేశారు. బ్యాడ్ టైంలో ప్రయోగాలు ఎందుకని సైలెంట్ గా ఉన్నారా లేక, మరేమైనా జరిగిందా అన్నది ఇంట్రెస్టింగ్ గా మారింది. మరత్వాడ, విదర్భ ప్రాంతాలు తెలంగాణతో సరిహద్దుగా ఉన్నాయి. సో ఎలాగైనా తమ ఎఫెక్ట్ చూపొచ్చు అనుకున్నారు. సరిహద్దులోని మహారాష్ట్ర గ్రామాలను టార్గెట్ చేశారు. సభలు సమావేశాలు నిర్వహించారు. సరిహద్దు సెగ్మెంట్ల ఎమ్మెల్యేలను నాడు ఇంఛార్జ్ లుగా కూడా పెట్టారు. తెలంగాణలో అమలైన రైతుబంధు, రైతుబీమాతో అక్కడి రైతులు ఆకర్షితులైనట్లు, తమ ఊళ్లను తెలంగాణలో కలపాలని డిమాండ్లు కూడా చేసినట్లు అప్పట్లో ప్రచారాలు చేసుకున్నారు. అయితే మహా రాష్ట్రలో ఎంట్రీ కోసం గతంలో చాలా పెద్ద కథే నడిచింది. మరత్వాడా, విదర్భ ప్రాంతాల్లో సమావేశాలను నిర్వహించారు గులాబీ బాస్. మహారాష్ట్రలో బీఆర్ఎస్ ను ఆదరిస్తే.. తెలంగాణలో అమలవుతున్న పథకాలను మహారాష్ట్ర రైతులకూ వర్తింపజేస్తామన్నారు. జాతీయ స్థాయిలో సత్తాచాటాలని మహారాష్ట్ర, కర్ణాటక, మధ్యప్రదేశ్, ఒడిశా, బిహార్ లో కేసీఆర్ పర్యటించి అక్కడ కూడా పార్టీ శాఖలను ఏర్పాటు చేశారు. అయితే అన్నిటికంటే ఆయన మహారాష్ట్రపైనే ఎక్కువ ఫోకస్ పెట్టారు. నాగపూర్, సోలాపూర్, నాందేడ్ ప్రాంతాలలో పార్టీ కార్యాలయాలు కూడా ప్రారంభించారు. కొన్ని ప్రాంతాల్లో ఎన్సీపీ, కాంగ్రెస్, శివసేనల నుంచి నాయకులు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. కేసీఆర్ తెలంగాణలో అధికారంలో ఉన్నప్పుడు వందలాది కార్ల కాన్వాయ్ తో సోలాపూర్ జిల్లాలోని పండరీపూర్ విఠలేశ్వర్ మందిరాన్ని దర్శించుకున్నా రు. అలాగే ఉస్మానా బాద్ జిల్లాలోని తుల్జా భవానీ టెంపుల్ దర్శించుకున్నారు. తీర్థయాత్రలు చేశారు. బహిరంగ సభలు నిర్వహించుకు న్నారు. మహారాష్ట్ర రైతుల పరిస్థితి ఇలా ఎందుకుందని ప్రశ్నించారు. తాము వస్తే కథ మారుస్తామ న్నారు. కానీ అసలు టైం వచ్చే సరికి అడ్రస్ లేకుండా పోయా రు. ఒకదశలో మహారాష్ట్ర నేతలు ఫోన్లు చేసినా లిఫ్ట్ చేయలేదు. దీంతో వారంతా తమదారి తాము చూసుకున్నారు.

## భారత్ అద్భుతమైన పురోగతిని సాధించింది

టీబీ (క్షయ) నివారణ విషయంలో అద్భుతమైన పురోగతి సాధించామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. టీబీ రహిత భారతదేశాన్ని ఆవిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తూనే ఉంటామని ఆయన వెల్లడించారు. అంకితభావం, వినూత్న రీతిలో ప్రయత్నాల ఫలితంగానే దేశంలో టీబీ తగ్గుదలకు కారణమని అన్నారు. ఇకపై కూడా 'ఉమ్మడి స్ఫూర్తి'తో టీబీ రహిత భారత్ కోసం పోరాడతామని అన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా మోదీ స్పందించారు. టీబీ నివారణలో భారత్ సాధించిన అద్భుతమైన పురోగతిని ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించిందంటూ కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా ఎక్స్ వేదికగా పెట్టిన పోస్టుపై ప్రధాని మోదీ ఈ మేరకు స్పందించారు. కాగా దేశంలో 2015 నుంచి 2023 మధ్య కాలంలో టీబీ వ్యాప్తి రేటు 17.7 శాతం మేర తగ్గిందని జేపీ నడ్డా పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా టీబీ తగ్గుదల రేటు 8.3 శాతం ఉండగా భారత్‌లో రెట్టింపు ఫలితం ఉందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వం లో తమ ప్రభుత్వం 'ని-క్షయ్ పోషణ్ యోజన' వంటి కీలకమైన కార్యక్రమాలను చేపడుతోందని, తద్వారా జాతీ య టీబీ నిర్మూలన కార్యక్రమాన్ని విస్తరించిందని నడ్డా ప్రస్తావించారు.

## ఏం చేసైనా అధికారంలోకి రావడమే మోదీ లక్ష్యం

**వయనాడు:** మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వంపై వయనాడ్ లోక్‌సభ ఉపఎన్నిక కాంగ్రెస్ అభ్యర్థి ప్రియాంక గాంధీ వాద్రా విమర్శలు గుప్పించారు. ప్రజాక్షేమం కోసం కాకుండా వాణిజ్యవేత్తల ప్రయోజనాల కోసమే బీజేపీ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ప్రజలను విడగొట్టడం, విద్వేష వ్యాప్తి, ప్రజాస్వామిక సంస్థలను నీరుగార్చడం ద్వారా అధికారంలో కొనసాగడమే మోదీ సర్కార్ లక్ష్యమని వయనాడ్‌లో ఆదివారంనాడు జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రియాంక అన్నారు. "మోదీ వాణిజ్య మిత్రుల కోసమే ఆయన ప్రభుత్వం పనిచేస్తుంది. ప్రజలకు మంచి భవిష్యత్తు ఇచ్చే ఆలోచన లేదు. కొత్త ఉద్యోగాల ఇవ్వరు, మెరుగైన విద్యా, ఆరోగ్య సౌకర్యాలు, ప్రోగ్రామ్‌ల పట్టింపు అసలే లేదు. ఏం చేసైనా అధికారంలో ఉండాలన్నదే వారి లక్ష్యం. మిమ్మల్ని విడగొడుతుంది, విద్వేష వ్యాప్తి చేస్తుంది. ప్రజాస్వామిక వ్యవస్థలను అణగదొక్కి మీ హక్కులను ఊడలాక్కుంటుంది" అని ప్రజలను ప్రియాంక అప్రమత్తం చేశారు. రాహుల్ గాంధీకి మద్దతుగా నిలిచిన వయనాడ్ ప్రజలకు ప్రియాంక కృతజ్ఞతలు తెలిపారు. రాహుల్ గాంధీని విమర్శించడమే పనిగా బీజేపీ పెట్టుకోవడంతో ఆయన ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారని అన్నారు. ఆయన ప్రతిష్టను దిగజార్చేందుకు పెద్ద ఎత్తున ప్రచారం జరిగిందని, అయితే సత్యం కోసం



పోరాడుతున్న రాహుల్‌కు ఇక్కడి ప్రజలు అండగా నిలిచారని, ఆయన పోరాటానికి దన్నుగా ఉన్నారని ప్రశంసించారు. గత ఎన్నికల్లో వయనాడ్ లోక్‌సభ నుంచి గెలిచిన రాహుల్ గాంధీ ఆ సీటుకు రాజనామా చేయడంతో ఉపఎన్నిక అనివార్యమైంది. దీంతో ఆ సీటు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రియాంక గాంధీ తొలిసారిగా ఎన్నికల బరిలోకి దిగారు. ప్రియాంకపై నవ్య హరిదాస్‌ను బీజేపీ ఎన్నికల బరిలోకి దింపింది. నవంబర్ 13న వయనాడ్ ఉపఎన్నికకు పోలింగ్ జరుగనుంది.

## యూపీ సీఎం యోగికి బెదిరింపు కాల్.. పురోగతి సాధించిన ముంబై పోలీసులు.. మహిళా టెక్కీ అరెస్ట్



ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్య నాథ్ ను చంపేస్తామని బెదిరించిన కేసులో ముంబై పోలీసులు పురోగతి సాధించారు. ముంబై నగరానికి సమీపంలోని థానే నగరంలో నివసిస్తున్న ఫాతిమా ఖాన్ (24)ను అరెస్ట్ చేశారు. పది రోజుల్లో యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ తన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయకుంటే 'బాబా సిద్ధిఖీ' మాదిరిగా చంపేస్తామని బెదిరింపు ఫోన్ కాల్ వచ్చింది. పోలీసులు ఫాతిమా ఖాన్ ను అరెస్ట్ చేసిన విచారించిన తర్వాత తన ఫోన్ నంబర్ నుంచే బెదిరింపు ఫోన్ కాల్ వచ్చిందని ఆమె అంగీకరించింది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో బీఎస్సీ డిగ్రీ పూర్తి చేసిన ఫాతిమా ఖాన్ మానసిక ఆరోగ్య సమస్యలతో సతమతం అవుతుందని పోలీసు వర్గాలు తెలిపాయి. ఆమె థానెలో తన కుటుంబంతో కలిసి జీవిస్తుందని, ఆమె తండ్రి టింబర్ బిజినెస్ చేస్తారని పోలీసు వర్గాల కథనం. శనివారం సాయంత్రం ముంబై ట్రాఫిక్ పోలీస్ కంట్రోల్ రూంకు యోగి ఆదిత్యనాథ్‌కు బెదిరింపు కాల్ వచ్చింది. గుర్తు తెలియని ఫోన్ నంబర్ నుంచి ఈ బెదిరింపు కాల్ వచ్చింది. ఇటీవల కొన్ని వారాలుగా ముంబై పోలీసులకు వివిధ వ్యక్తులను చంపేస్తామని బెదిరింపు కాల్స్ వెల్లువెత్తుతున్నాయి. వీటిలో అత్యధికం సల్మాన్ ఖాన్‌ను లక్ష్యంగా చేసుకుని వచ్చిన బెదిరింపు కాల్స్ ఎక్కువగా ఉన్నాయి. ఇటీవల బాబా సిద్ధిఖీ అనే ఎన్సీపీ నేతను గ్యాంగ్ స్టర్ లారెన్స్ బిష్ణోయ్ ముఠా కాల్చి చంపింది.

## అధికారమిస్తే చొరబాట్లకు చెల్లు చీటీ, యూసీసీ అమలు



రాంచీ: జార్ఖండ్ నిరంతరం చొరబాట్ల ముప్పును ఎదుర్కొంటోందని, బంగ్లాదేశ్ నుంచి చొరబాటుదారులు రాష్ట్రంలోకి ప్రవేశించడం వల్ల రాష్ట్రంలోని ఆదివాసీలకు పెనుముప్పు పొంచి ఉందని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అన్నారు. బీజేపీ ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకుంటే చొరబాటుదార్లను తరమివేస్తామని భరోసా ఇచ్చారు. జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఘట్‌శిలాలో ఆదివారం జరిగిన ఎన్నికల ర్యాలీలో అమిత్‌షా మాట్లాడుతూ, బంగ్లాదేశీయుల వలసలతో రాష్ట్రంలో ఆదివాసీల జనాభా గణనీయంగా తగ్గిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అయినప్పటికీ తగిన చర్యలు తీసుకోవడంలో హేమంత్ సోనెర్ ప్రభుత్వం చేతులెత్తేసిందని అన్నారు. "బంగ్లా చొరబాట్లతో జార్ఖండ్‌లో ఆదివాసీల సంఖ్య తగ్గిపోయింది. చొరబాట్లను హేమంత్ సర్కార్ ఆపగలదా? ఆపలేమంటూ ఆయన ప్రభుత్వం హైకోర్టుకు చెప్పింది. దీనిని వ్యతిరేకించిన చంపయి సోరెన్ ఆ పార్టీని (జేఎంఎం) విడనాడారు. అదే మీరు బీజేపీని ఎన్నుకుంటే జారా?ండ్ నుంచి చొరబాటుదారులను వెనక్కి పంపించేస్తాం" అని అమిత్‌షా చెప్పారు.

### భూములను అన్యాక్రాంతం కానీయం

గిరిజన సంక్షేమానికి కట్టుదిట్టమైన చట్టాలు చేస్తామని అమిత్‌షా సభాముఖంగా హామీ ఇచ్చారు. గిరిజనుల భూములను చొరబాటుదారుల పేర్లతో రిజిస్టర్ కావడానికి అనుమతించే ప్రసక్తే లేదన్నారు. ఆ దిశగా చట్టం తెస్తామని చెప్పారు. చొరబాటుదారులు మన ఆడకూతుళ్లను పెళ్లాడి అందుకు ప్రతిగా వారి భూములను సొంతం చేసుకుంటున్నారని చెప్పారు. తాము తెచ్చే చట్టం వల్ల చొరబాటుదారులకు అలాంటి వెసులుబాటు ఏదీ ఉండదన్నారు. అప్పటికే సొంతం చేసుకున్న భూములను కూడా తిరిగిచ్చేయాల్సి ఉంటుందని చెప్పారు.

### ఉమ్మడి పౌరస్మృతి తెస్తాం కానీ..

జార్ఖండ్‌లో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ) అమలు చేస్తామని కూడా అమిత్‌షా హామీ ఇచ్చారు. యూసీసీతో గిరిజన సంస్కృతికి తెరపడుతుందంటూ వాళ్ల (జేఎంఎం-కాంగ్రెస్) తప్పుడు ప్రచారం సాగిస్తున్నరని అన్నారు. యూసీసీని జారా?ండ్‌లో తాము అమలు చేస్తామని, అయితే ఆపరిధిలోకి గిరిజనులకు తీసుకురామని అమిత్‌షా భరోసా ఇచ్చారు. గిరిజనులు, వారి చట్టాలను మోదీ ప్రభుత్వం గౌరవిస్తుందని వాగ్దానం చేశారు.

## రైతుల పట్ల నిర్లక్ష్యంగా మహాయుతి సర్కార్



మహారాష్ట్రలోని అధికార కూటమి 'మహాయుతి' ప్రభుత్వం ఇచ్చిన హామీలు, వాగ్దానాలను నిలబెట్టుకోవడంలో విఫలమైందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జైరాం రమేష్ పేర్కొన్నారు. ద్రోహంతో కొలువు దీరిన మహాయుతి ప్రభుత్వ వైఫల్యాలను మహారాష్ట్ర ప్రజలు క్షమించరని వ్యాఖ్యానించారు. బీజేపీ, శివసేన (ఏక్ నాథ్ షిండే), ఎన్సీపీ (అజిత్ పవార్) సారథ్యంలోని మహాయుతి సర్కార్ హయాంలో రైతులు అత్యంత నిర్లక్ష్యానికి గురయ్యారని ఆరోపించారు. 2019లో అప్పటి సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ రూ.20 వేల కోట్ల నుంచి రూ.25 వేల కోట్ల ప్యాకేజీతో ప్రతి పల్లెకు పైపులైన్ ద్వారా తాగునీరు సరఫరా చేస్తామని హామీ ఇచ్చారని జైరాం రమేశ్ గుర్తు చేశారు. గత వేసవికల్లా ఐదేండ్లు పూర్తయినా ఫడ్నవీస్ తన హామీ నిలుపుకోలేకపోయారని, ప్రజల తాగునీటి సమస్యకు పరిష్కారం చూపలేకపోయారని చెప్పారు. మరత్వాడాలో ప్రతి గ్రామానికి తాగునీటి పంపిణీకి వాటర్ గ్రిడ్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ ఇప్పటికీ అమలు చేయలేదని జైరాం రమేశ్ ఆరోపించారు. 600 పై చిలుకు గ్రామాలు, 178 చిన్న గ్రామాలు నీటి కొరత ఎదుర్కొంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. జల యుక్త్ శివిర్ అని హామీలు ఇచ్చిన మహాయుతి సర్కార్ దాన్ని జల్ ముక్త్ శివిర్ గా మార్చేశారన్నారు.

## సినీ నటుడు, కేంద్ర మంత్రి సురేశ్ గోపీపై కేసు.. రూల్స్ బ్రేక్ చేశారని ఆరోపణలు



కేంద్ర సహాయ మంత్రి, ప్రముఖ సినీ నటుడు సురేశ్ గోపీపై కేసు నమోదైంది. ట్రాఫిక్ ఉల్లంఘిస్తూ నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడంతో పాటు అబులెన్స్‌ని దుర్వినియోగం చేశారన్న అభియోగాలపై కేరళ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఏడాది ఏప్రిల్ 20న త్రిస్సూర్‌పురంలోని స్వరాజ్ మైదానానికి ఆయన అంబులెన్స్‌లో చేరుకున్నారు. వన్ వే రోడ్డులో ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించినట్లు ఆరోపణలు ఉన్నాయి. అయితే, అత్యవసర పరిస్థితుల్లో రోగులను తరలించేందుకు వినియోగించే అంబులెన్స్‌లో ప్రయాణించడం వివాదాస్పదంగా మారింది. అయితే, ఆ సమయంలో ఆయన అనారోగ్య సమస్యలతోనే అంబులెన్స్‌లో వచ్చినట్లుగా వివరణ ఇచ్చారు. కాలు నొప్పి ఉందని.. దాంతో జనాల్లో నడవలేనంటే రాజకీయ ప్రయోజనాలు లేని కొందరు యువజనులు తనకు అంబులెన్స్‌లో సమకూర్చారని చెప్పారు. కమ్యూనిస్ట్ పార్టీకి చెందిన నేత ఫిర్యాదు మేరకు సురేశ్ గోపీపై కేసు నమోదైంది. బీఎన్ఎస్ 279, 34 సెక్షన్లు, మోటారు వాహనాల చట్టం కింద 179, 184, 188, 192 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. సురేశ్ గోపీ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. మలయాళ చిత్ర పరిశ్రమలో స్టార్ హీరో. ఆయన రాజకీయ రంగ ప్రవేశం చేసి బీజేపీ తరఫున పోటీ చేసి లోక్‌సభకు ఎన్నికైన నేత తొలినేత ఆయనే. ప్రస్తుతం ఆయన మోదీ ప్రభుత్వంలో పెట్రోలియం శాఖ సహాయమంత్రిగా పని చేస్తున్నారు.



# పవన్ కళ్యాణ్ 'ఉస్తాద్ భగత్ సింగ్' స్క్రిప్ట్‌లో మార్పులు..?

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రాలలో ఒకటి 'ఉస్తాద్ భగత్ సింగ్' . ఈ సినిమాకు గబ్బర్ సింగ్ ఫేమ్ హరీశ్ శంకర్ దర్శకత్వం వహిస్తుండగా.. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. 2022లోనే మొదలైన ఈ చిత్రం ఆంధ్రప్రదేశ్ ఎన్నికల వలన వాయిదా పడింది. అయితే ఈ సినిమా షూటింగ్ ఎప్పుడు మొదలవుతుందా అని ఫ్యాన్స్‌తో పాటు సినీ ప్రేక్షకులు ఆసక్తితో ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే ఈ మూవీ సంబంధించి ఒక వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ సినిమా స్క్రిప్ట్‌కి సంబంధించి మార్పులు చేస్తున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి. ఈ సినిమాకు సంబంధించి మార్పులు చేయమని హరీశ్‌ను పవన్ కోరగా.. హరీశ్ ఒకే చెప్పినట్లు తెలుస్తుంది. కొన్ని రోజుల క్రితం హరీశ్ శంకర్ పవన్‌ను కలువగా.. ఈ మార్పులు గురించి చర్చ వచ్చినట్లు తెలుస్తుంది. అలాగే ఈ సినిమాలో డైలాగ్స్‌కు సంబంధించి కూడా వాటి వెర్షన్?ను మార్చమని పవన్ కోరారని, అందుకు తగ్గట్లు హరీశ్ స్క్రిప్ట్ రీవర్క్ చేస్తున్నారని సమాచారం. కాగా ఈ మూవీ షూటింగ్ త్వరలోనే హైదరాబాద్‌లో ప్రారంభంకాబోతున్నట్లు తెలుస్తుంది.




# తప్పు సరిదిద్దుకునే పనిలో పూజా హెగ్డే.!

ఆ మధ్య సౌత్ నార్త్ ఇండస్ట్రీల్లో సూపర్ ఫామ్‌లో కనిపించిన పూజా హెగ్డే సడన్‌గా స్లో అయ్యారు. వరుస ఫెయిల్యూర్స్‌తో అమ్మడి కెరీర్ గాడి తప్పింది. దీంతో అవకాశాలు కూడా చేజారాయి. ఇప్పుడిప్పుడే మళ్లీ ఫామ్‌లోకి వస్తున్న ఈ బ్యూటీ, మళ్లీ కెరీర్ మీద ఫోకస్ చేస్తున్నారు. కొత్త ఏడాదికి కొత్త ప్లాన్‌తో సిద్ధమవుతున్నారు. రాధేశ్యామ్ రిలీజ్‌కు ముందు కెరీర్‌లో మంచి ఫామ్‌లో ఉన్నారు పూజా హెగ్డే. కానీ ఆ సినిమా ఫెయిల్యూర్ అరవింద ఆశలు ఆవిరి చేసేసింది. రాధేశ్యామ్ సూపర్ హిట్ అయితే పాన్ ఇండియా హీరోయిన్‌గా బిజీ అవ్వొచ్చని భావించిన బుట్టబొమ్మకు షాక్ తగిలింది.ఆ తరువాత నార్త్ సినిమాలు కూడా ఫెయిల్ అవ్వటంతో పూజా కెరీర్ పూర్తిగా గాడి తప్పింది. కొంత కాలం సౌత్, నార్త్ ఇండస్ట్రీలో పూజ పేరే వినిపంచలేదు. ఈ పరిస్థితుల్లో తమిళ సినిమా బుట్టబొమ్మకు మళ్లీ ఛాన్స్ ఇచ్చింది. ప్రజెంట్ సూర్య 44, దళపతి 69 సినిమాల్లో నటిస్తున్నారు పూజా హెగ్డే. తాజాగా వరుణ్ ధావన్ హీరోగా తెరకెక్కుతున్న ఓ హిందీ సినిమాకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. తిరిగి ఆఫర్స్ వస్తుండటంతో కెరీర్ మీద ఫోకస్ పెంచిన పూజా హెగ్డే కొత్త స్ట్రాటజీ సిద్ధం చేస్తున్నారు. గతంలో తాను చేసిన తప్పులను ఎనలైజ్ చేసుకొని..,ఇక మీదట చేయబోయే సినిమాల విషయంలో ఆ తప్పులు జరగకుండా చూసుకుంటానని చెబుతున్నారు. నెక్స్ట్ ఇయర్ తన కెరీర్‌లో కొత్త టర్న్ రాబోతుందంటున్నారు బుట్టబొమ్మ.



# ఇకపై అలాంటి సాంగ్స్ చేయను..

పాన్ ఇండియా లెవల్లో అత్యధిక ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న హీరోయిన్లలో సమంత ఒకరు. ఎన్నో హిట్ చిత్రాలతో సౌత్ ఇండస్ట్రీలో గుర్తింపు తెచ్చుకున్న సామ్.. ఇప్పుడు బాలీవుడ్ చిత్రాల్లో నటిస్తుంది. చివరిసారిగా ఖుషి చిత్రంలో కనిపించిన సామ్.. కొన్ని నెలలుగా మయోసైటిస్ సమస్యకు చికిత్స తీసుకుంటూ విశ్రాంతి తీసుకుంటున్న సంగతి తెలిసిందే. ఇప్పుడిప్పుడే మీడియ ముందుకు వస్తుంది ఈ ముద్దుగుమ్మ. చాలా రోజులుగా సినిమాలకు దూరంగా ఉంటుంది సామ్. కానీ అంతకు ముందు ఆమె నటించిన సిటాడెల్ వెబ్ సిరీస్ ఇటీవలే పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తి చేసుకుంది. ఈ సిరీస్ త్వరలోనే అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కానుంది. నవంబర్ 7 నుంచి ఈ సిరీస్ అందుబాటులోకి రానుంది. రాజ్ అండ్ డీకే దర్శకత్వం వహించిన ఈ సిరీస్ లో బీటౌన్ హీరో వరుణ్ ధావన్ ప్రధాన పాత్ర పోషించారు. ఈ సిరీస్ ప్రమోషన్లలో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సామ్ ఆసక్తికర కామెంట్స్ చేసింది.గతంలో ఓ మీడియకు ఇచ్చిన ఇంటర్వ్యూలో సామ్ మాట్లాడుతూ ఆసక్తి విషయాలను పంచుకుంది. ఇక పై మీరు స్పెషల్ సాంగ్స్ చేస్తారా ? అని అడగ్గా.. చెయ్యనని చెప్పింది. అల మీరు సింగిల్ గా ఉండాలని అనుకుంటున్నారా అంటే లేదు అంటూ ఆన్సర్ ఇచ్చింది. అంటే ఇకపై సా స్పెషల్ సాంగ్స్ చేయనని.. అలాగే సింగిల్ కాకుండా మింగిల్ అవ్వడానికి రెడీగా ఉన్నానంట చెప్పిందంటూ ఈ వీడియోను తెగ షేర్ చేస్తున్నారు ఫ్యాన్స్.ఇదిలా ఉంటే.. అల్లు అర్జున్ నటించిన పు చిత్రంలో సామ్ స్పెషల్ సాంగ్ చేసిన సంగతి తెలిసిందే. ఊ అంటావా మావ ఊహు అంటావ సాంగ్ రేంజ్ లో హిట్టయ్యిందో చెప్పక్కర్లేదు. ఇక ఇప్పుడు పుష్ప 2లోనూ స్పెషల్ సాంగ్ ఉంటుందని.. అందులో సమంతతోపాటు మరో హీరోయిన్ శ్రీలీల కూడా కనిపించనుందంటూ టాక్ వినిపిస్తుంది. కానీ దీనిపై ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన రాలేదు.

# చిలకపచ్చ చీరలో తెలుగింటి అందం.. కట్టిపడేస్తోన్న ఈషా రెబ్బ..

టాలీవుడ్ ఇండస్ట్రీలో గుర్తింపు తెచ్చుకున్న అతి తక్కువమంది తెలుగమ్మాయిలలో ఈషా రెబ్బ ఒకరు. తెలుగు ప్రేక్షకులకు ఈ అమ్మడు గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. అద్భుతమైన నటనతో సినీ ప్రియులను మెప్పించింది ఈ ముద్దుగుమ్మ. తెలుగులో వరుస సినిమాల్లో నటించి మెప్పించింది. చిన్న చిన్న సినిమాల్లో నటిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈ వయ్యారికి ఇప్పటివరకు సరైన బ్రేక్ మాత్రం రాలేదు. అలాగే పెద్ద స్టార్ హీరోల సినిమాల్లో సెకండ్ హీరోయిన్ గా కనిపించింది.అంతకు ముందు ఆ తర్వాత సినిమాతో కథానాయికగా తెలుగు తెరకు పరిచయమైన ఈ అమ్మడు.. అమీ తుమీ, విస్మయం, బ్రాండ్ బాబు వంటి చిత్రాల్లో నటించింది. ఎన్టీఆర్ నటించిన అరవింద సమేత వీర రాఘవ మూవీలోనూ మెరిసింది. ఈ చిత్రంలో పూజా హెగ్డే హీరోయిన్ కాగా.. సెకండ్ హీరోయిన్ గా కనిపించింది ఈషా. ఆ తర్వాత పలు చిత్రాల్లో కనిపించిన ఈ అమ్మడు.. ఓటీటీ ప్లాట్ ఫామ్స్ పై సందడి చేసింది. వెబ్ సిరీస్ చేస్తూ సినీ ప్రియులను అలరించింది.తాజాగా చిలకపచ్చ చీరలో అందంగా ముస్తాబయ్యింది ఈషా. ఇందుకు సంబంధించిన ఫోటోస్ ఇన్ స్టాలో షేర్ చేయగా.. నెటిజన్లు ఫిదా అవుతున్నారు. ఈషాను చూసి అందమే అసూయ పడుతుందంటూ కామెంట్స్ చేస్తున్నారు.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613